# ప్రజాశక్తి

గురువారం 1 జనవరి 2026 8 పేజీలు

గుంటూరు పల్నాడు

## ఇళ్లు కోల్పోయే వారికి ప్రత్యామ్నాయం ఎక్కడ?

- లే అవుట్‌లు ఖరారు కాకుండానే తొలగింపునకు గ్రామసభలు
- రాజధాని రైతుల్లో పెరుగుతున్న అసంతృప్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అమరావతి రాజధాని గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న రహదారులకు అవసరమైన భూములు తీసుకునేందుకు రోడ్డు పక్కన ఉన్న ఇళ్లను తొలగించాల్సి వస్తోంది. ఆయా గ్రామాల్లో రోడ్డు పక్కన ఉన్న నివాసితుల ఇళ్లకు చెందిన స్థలాలను స్వాధీనం చేసుకునేందుకు సిఆర్‌డిఎ అధికారులు నిర్వహిస్తున్న గ్రామసభలు వివాదాస్పదంగా మారాయి. ఈ-1 నుంచి ఈ-10 వరకు, ఎన్-1 నుంచి ఎన్-8 వరకు రాజధానిలో కీలకంగా ఉన్నాయి. మందడం గ్రామానికి నాలుగు వైపులా కీలక మార్గాలు వెళ్తున్నాయి. ఈ గ్రామానికి ఉత్తరం వైపు ఈ-3 సీడ్ యాక్సిస్ రోడ్డు ఉండగా తూర్పున ఎన్-7 రోడ్డు ఉంది. దక్షణాన ఈ-5 ఉండగా పడమర ఎన్-9రోడ్డు వెళ్తుంది. తాజాగా ఈ-8 రోడ్డు నిర్మాణం కోసం మందడం గ్రామంలోని ఇళ్లు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో పలు ఇళ్లు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలను ఎంపిక చేయకుండానే సిఆర్‌డిఎ అధికారులు రైతులతో చర్చలు జరపడం, ఇళ్లు, స్థలాలను కోల్పోతున్న తమకు ప్రత్యామ్నాయంగా స్థలాల ఎంపికకు ఎటువంటి లే అవుట్‌లను ఎంపిక చేయకపోవడం వల్ల ప్రజల్లో అలజడి ప్రారంభమైంది.

మొత్తం 29 గ్రామాల పరిధిలో తొలి విడత 11 గ్రామాల్లో పరిధిలో రహదారుల అభివృద్ధిని చేపట్టారు. అటు సత్తెనపల్లి నుంచి ఇటు విజయవాడ నుంచి వచ్చే వాహనాల రాకపోలకు కీలకమైన మందడం, రాయపూడి ప్రధాన రహదారి విస్తరణకు పూనుకొన్న సిఆర్‌డిఎ అధికారులు రోడ్డు పక్కన ఉన్న నివాసితుల ఇళ్లను స్వాధీనం చేసుకుంటామని చెబుతున్నారు. కానీ వారికి ప్రత్యామ్నాయంగా ఇంత వరకు ఎటువంటి లే అవుట్‌లను సిద్ధం చేయలేదు. రాజధానికి భూ సమీకరణలో భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్‌ల కేటాయింపుల్లో కొంత మంది తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణలు విన్పిస్తున్నాయి. ప్రధానంగా వాగులు, వంకలు, ముంపు ప్రాంతాల్లో, వీధి పోటు ఉన్న చోట ప్లాట్లు కేటాయింపుపై ఇప్పటికే అసంతృప్తిగా ఉన్న రైతులు తాజాగా రోడ్ల నిర్మాణం పేరుతో రోడ్డు పక్కన ఇళ్లను తొలగించాలన్న ప్రతిపాదనలపైనా ఆగ్రహంగా ఉన్నారు. ప్రదానంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయే వారికి ఇచ్చే ప్యాకేజి, ప్రత్నామ్నాయ స్థలాల కేటాయింపుపై అస్పష్టత రైతుల్లో అలజడి కల్గడానికి కారణమవుతోంది.

ఇటీవల మందడం గ్రామసభలో దొండపాటి రామారావు అనే రైతుల మృతి కలకలం రేపింది. రాజధాని

2లో

## జోరుగా.. హుషారుగా...

### విద్యా సంస్థలు, హోటళ్లు, కార్యాలయాల్లో వేడుకలు

కేసు కొనుగోళ్లతో దుకాణం వద్ద సందడి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నూతన సంవత్సర వేడుకలు బుధవారం సాయంత్రం నుంచి ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. అర్ధరాత్రి దాటే వరకూ వేడుకలు కొనసాగాయి. విద్యా సంస్థలు, పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ముందస్తు వేడుకలు నిర్వహించారు. కొన్ని పాఠశాలలకు గురువారం సెలవు ప్రకటించారు. విద్యా సంస్థలు, హోటళ్లలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 8 గంటల నుంచి ఒంటి గంట వరకు హోటళ్లు, ఫంక్షను హాల్స్, విద్యా సంస్థలు, అతిథి గృహాలు, క్లబ్బుల్లో పెద్ద ఎత్తున వేడుకలను నిర్వహించారు. గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులో ప్రత్యేకంగా టిక్కెట్లు పెట్టి ఈవెంట్స్ నిర్వహించారు.

2లో

## రేపటి నుండి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

### గ్రామాల వారీగా షెడ్యూలు విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని జనవరి 2 నుండి 9వ తేదీ వరకు జిల్లాలో చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో రూపొందించిన

2లో



## ఇళ్లు కోల్పోయే వారికి ప్రత్యామ్నాయం ఎక్కడ?

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల్లో అంతర్గత అభివృద్ధి పనులకు రూ.900 కోట్లు కేటాయించినా స్థానికుల భాగస్వామ్యంతో ప్రణాళికలు రూపొందలేదని పలువురు బహిరంగంగానే ఆరోపించారు. తాజాగా రోడ్ల నిర్మాణం కోసం తమకు సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన తమకు ప్రత్యామ్నాయ స్థలాలు అడిగితే సిఆర్‌డిఎ అధికారులు స్పందించడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. వ్యాపారులకు, పారిశ్రామిక వేత్తలకు అడిగిన ప్రదేశంలో స్థలాలు ఇస్తున్నారని రైతులకు మాత్రం ఏ గ్రామం వారికి ఆగ్రామంలో ఇవ్వాలనే నిబంధనలను అమలు కావడం లేదని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎంపి గోకరాజు గంగరాజు ఉండవల్లి, పెనుమాకకు చెందిన భూములిస్తే ఆయనకు వెలగపూడిలో సిఎం చంద్రబాబు నూతన నివాసం వద్ద ప్రతామ్నాయ ప్లాట్లు కేటాయించిన విషాయన్ని రైతులు గుర్తు చేస్తున్నారు. తమకు మాత్రం ఇచ్చిన చోట తీసుకోవాలనే హకుం జారీ చేయడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన తాము ఇప్పుడు ఇళ్లు కూడా కోల్పోవాల్సిందేనా అనే బాధ రైతుల్లో వ్యక్తమవుతోంది.

## టిటిడికి లావురత్తయ్య రూ.కోటి విరాళం

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి:** గుంటూరుకు చెందిన విజ్ఞాన్స్ విద్యా సంస్థల అధినేత లావు రత్తయ్య బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు రత్తయ్య దంపతులు తిరుమలలోని టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడుకి రూ.కోటి డిడిని అందచేశారు. రత్తయ్య దంపతులను బి.ఆర్.నాయుడు అభినందించారు.

## పేదలకు భరోసాగా పింఛన్లు

**ప్రజాశక్తి-గుంటూరు :** రాష్ట్రప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు కొండంత భరోసానిస్తుందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. బుధవారం నగరంలోని 37వ డివిజన్‌లోని రామన్నపేట, 33వ డివిజన్‌లోని బ్రాడీపేట ప్రాంతాలలో ప్రభుత్వం అందిస్తున్న యన్.టి.ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గని వఅద్దులకు, వికలాంగులకు, వితంతు మహిళకు పెన్షన్లను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి 33వ డివిజన్ అధ్యక్షులు పోపూరి నరేంద్ర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.హనుమంతరావు, ఉప్పుటూరి పేరయ్య, వి.రామకృష్ణ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

**ప్రజాశక్తి-గుంటూరు :** వార్డుల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా, నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కెవిపి కాలనీ, కోదండరామయ్య నగర్, ఇన్నర్ రింగ్‌రోడ్ ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయడం ముఖ్యమని, పనుల జాప్యం వలన ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుందని అన్నారు. సిసి రోడ్లు, డ్రెయిన్ల క్యూరింగ్‌పై ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. నిర్మాణ అనంతరం వ్యర్థాల తొలగింపు సదరు కాంట్రాక్టర్‌దేనని స్పష్టం చేశారు. గడ్డిపాడు రైల్వేగేటు నుండి ఇన్నర్ రింగ్ రోడ్‌లో సెంట్రల్ డివైడర్, రోడ్ వెంబడి మొక్కలు నాటాలని పార్క్ సిబ్బందిని, హోర్డింగ్స్, బోర్డులను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శిల్పారామం వద్ద పచ్చదనం పెంపునకు చేపట్టిన పనులను వేగంగా చేయాలని, ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్3 మార్గంలో రోడ్‌కి ప్యాచ్ వర్క్‌లు చేపట్టాలని ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ ఎన్.బాలాజీ, ఎస్‌ఈ సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎంహెచ్‌ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

# డ్రగ్స్ వినియోగం మానవ మనుగడకే ప్రమాదం : డిఎస్‌పి

మాట్లాడుతున్న డిఎస్‌పి అరవింద్

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మానవ ప్రాణాలకే కాకుండా, భవిష్యత్తు పూర్తిగా నాశనం అయ్యే ప్రమాదం ఉందని గుంటూరు పశ్చిమ సబ్ డివిజన్ డిఎస్‌పి కె.అరవింద్ హెచ్చరించారు. టిజెపిఎస్ కళాశాలలో బుధవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం ఒక్కసారిగా ఆసక్తితో మొదలైనప్పటికీ, అది జీవితాంతం వెంటాడే వ్యసనంగా మారుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి తన కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఉపయోగపడే విధంగా జీవితం మలుచుకోవాలని సూచించారు. కేసులు నమోదైతే కనీసం పదేళ్ల నుండి గరిష్టంగా 20 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రముఖ వైద్యులు మండవ శ్రీనివాసరావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు శారీరకంగా, మానసికంగా తీవ్ర నష్టం కలిగిస్తాయని చెప్పారు. ఆరు నెలల పాటు గంజాయి సేవిస్తే నరాల బలహీనత ఏర్పడుతుందని, ఏడాది పాటు వినియోగిస్తే పక్షవాతం వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. పట్టాభిపురం సిఐ గంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైన దశ అని, ఈ సమయంలో మంచిచెడులను గుర్తించి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. చదువుపై శ్రద్ధ వహించి, ఉన్నత స్థానాలను సాధించి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని కోరారు. అనంతరం ఎస్సైలు రామాంజనేయులు, తరంగిణి, టిజెపిఎస్ కళాశాల ప్రిన్సిపల్ కామేశ్వర శాస్త్రి మాట్లాడారు.

## పౌర హక్కులపై అందరికీ అవగాహన అవసరం

**ప్రజాశక్తి - మాచర్ల రూరల్**

సమాజంలోని ప్రతి ఒక్కరు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తాహశీల్దార్ కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని రాయవరం గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించగా తహశీల్దార్ మాట్లాడుతూ సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కలిగించకూడదన్నారు. ప్రతి ఒక్క మనిషికి రాజ్యాంగ పరంగా జీవించే హక్కు ఉందని, ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగనంత వరకు మీ స్వేచ్ఛను ఉపయోగించుకోవచ్చని అన్నారు. రాజ్యాంగం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందుపరిచిన ఫలాలను ఉపయోగించుకొని ప్రతి ఒక్కరూ అభ్యున్నతి సాధించాలని సూచించారు.

# జోరుగా.. హుషారుగా...

(మొదటి పేజీ తరువాయి)

ధనికులు, ఉన్నతాధికారులు టిక్కెట్ రూ.5 వేలు అయినా కొనుగోలు చేసి వేడుకలను వీక్షించడానికి వెళ్లారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు తమ సహచర అధికారులు, సిబ్బందితో కలసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. చర్చీలు, ఆలయాల వద్ద రద్దీ పెరిగింది. రాత్రి 12 గంటల వరకు ప్రార్ధనలు నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, చర్చిలు, ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు రహదా రులన్నీ కిటకిటలాడాయి. రాత్రి 10 గంటల నుంచి పోలీసులు రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నారు. యువత అదుపు తప్పకుండా పోలీసులు కూడలి ప్రదేశాల్లో పికెట్లు ఏర్పాటు చేశారు. పెట్రోలింగ్ నిర్వహించారు. మద్యం దుకాణాలు, బార్లకు రాత్రి 12 గంటల వరకు నడుపుకొనే అవకాశం ఉండటంతో ఇతర దుకాణాలు కూడా ఇదే విధంగా కొనసాగించారు.

నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. కేకులు, స్వీట్స్, పండ్లు, బహుమతులు, బొకేలు, విక్రయాలు భారీగా జరిగాయి. గుంటూరుతో పాటు నర్సరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, తెనాలి, పొన్నూరు, మంగళగిరి, తాడేపల్లి తదితర పట్టణాల్లో కూడా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి వ్యాపారులు కొనుగోలు దారులను ఆకర్షించారు. బేకరీలు, బొకేలు, పూలు, పండ్ల, వస్త్ర దుకాణాలు కిటకిటలాడాయి. ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు బొకేలు, పూలదండలు తీసుకురావద్దని కలెక్టర్లు సూచించడంతో బొకేల విక్రయాలు కొంత తగ్గాయి. అంతేగాక వీటి ధరలు కూడా భారీగా ఉండటం వల్ల ఎక్కువ మంది పుస్తకాలు, స్వీట్ బాక్సులు, డెయిరీల కొనుగోలుకు ఆసక్తి చూపారు. పట్టణాలతో పాటు మండల కేంద్రాల్లో కూడా పెద్ద సంఖ్యలో ఈ దుకాణాలు వెలిశాయి. రహదారుల పక్కన మిఠాయిలు, కేకులు, కూల్‌డ్రింక్స్, పండ్లు, ఫలాలు, బొకేలు, పూలదండలు విక్రయించే స్టాల్స్‌కి సాయంత్రం నుంచి రాత్రి వరకు రద్దీ కొనసాగింది. మహిళలు, యువతులు రాత్రి 12 గంటల వరకూ ముగ్గులు, నివాసాల అలంకరణలో నిమగ్నమయ్యారు. మద్యం దుకాణాలు, బార్లు, రెస్టారెంట్‌లకు మరో గంట సమయం పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. పలుచోట్ల అధికారులు మద్యంతో కూడిన పార్టీలకు అనుమతివ్వడం గమనార్హం.

# రేపటి నుండి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తారని తెలిపారు. మండల స్థాయిలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆయా తేదీల్లో గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి జిల్లాలో మొత్తం 35,690 పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ పంపిణీ చేస్తారని తెలిపారు. 2వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి మేడికొండూరు మండలం డోకిపర్రు, వరగాని గ్రామాల్లో, వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడు, ప్రత్తిపాడు మండలం కొండపాడు, దుగ్గిరాల మండలం చినపాలెం, చేబ్రోలు మండలం మేసరగడ్డ అనితవరం, తెనాలి మండలం దేవరపల్లి సిరి గ్రామాల్లో పంపిణీ ఉంటుందని, 3వ తేదీ ఉదయం 10 గంటల నుండి మేడికొండూరు మండలం పాలడుగు, వట్టిచెరుకూరు మండలం గారపాడు, ప్రత్తిపాడు మండలం కొండ జాగర్లమూడి, పెదనందిపాడు మండలం రావిపాడు, దుగ్గిరాల మండలం డీపీ అగ్రహారం, చింతలపూడి, తెనాలి మండలం నందివెలుగు గ్రామాల్లో ఉంటుందని, 5వ తేదీ ఉదయం 10 గంటల నుండి వట్టిచెరుకూరు మండలం ముట్లూరు, కారంపూడిపాడు, ప్రత్తిపాడు మండలం గొట్టిపాడు గ్రామాల్లో, 6వ తేదీ ఉదయం 10 గంటల నుండి మేడికొండూరు మండలం విశదల, మధ్యాహ్నం 2 గంటల నుండి వెలవర్తిపాడు, వట్టిచెరుకూరు మండలంలో ఉదయం 10 గంటల నుండి లేమల్లెపాడు, వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు మండలం ఈదులపాడు, పెదనందిపాడు మండలం రాజుపాలెం., దుగ్గిరాల మండలం తుమ్మపూడి, తెనాలి మండలం పినపాడు గ్రామాల్లో, 7వ తేదీ ఉదయం 10 గంటల నుండి మేడికొండూరు మండలం సిరిపురం, వట్టిచెరుకూరు మండలం చామల్లపాడు, ప్రత్తిపాడు మండలం గనికపాడు, దుగ్గిరాల మండలం మోరంపూడి గ్రామాల్లో, 8వ తేదీ ఉదయం 10 గంటల నుండి మేడికొండూరు మండలం కొర్రపాడు, వట్టిచెరుకూరు మండలం యామర్రు, పెదనందిపాడు మండలం ఉప్పలపాడు, దుగ్గిరాల మండలం కొండూరు, తెనాలి మండలం సంగంజాగర్లమూడి గ్రామాల్లో, 9వ తేదీన మేడికొండూరు మండలం మంగళగిరిపాడు, పొనుగుపాడు కండ్రిక, పొట్లపాడు, వట్టి చెరుకూరు మండలం కుర్నూతల, దుగ్గిరాల మండలం శృంగారపాడు గ్రామాల్లో పాస్‌పుస్తకాల పంపిణీ ఉంటుందని వివరించారు.

కాల్వను పరిశీలిస్తున్న కల్లూరి కుసుమ, మల్లికార్జునరావు

## మరో రెండు తడులకు సాగునీరు

**ప్రజాశక్తి - ప్రత్తిపాడు**

సాగు నీరందలేదని రైతులెవ్వరూ బాధపడొద్దని, మరో రెండు తడులకు నీరందిస్తామని డిస్టిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు కల్లూరి కుసుమ అన్నారు. పాత మల్లయ్యపాలెం మేజర్ కాల్వను ఎన్‌ఎస్‌పి డిఇ మల్లికార్జునరావుతో కలిసి బుధవారం పరిశీలించిన కుసుమ.. పాతమల్లయ్యపాలెం, కొత్తమల్లయ్యపాలెం, పల్లపాడు గ్రామాలనూ సందర్శించారు. మిర్చి, మొక్కజొన్న పొలాలకు నీరు అందుతుందా? లేదా? అని రైతులను అడిగారు. గత నెల రోజులుగా 50 క్యూసెక్కులు నీటిని నిత్యం సరఫరా చేస్తున్నామని, చివరి భూములకు కూడా నీరందిస్తున్నామని చెప్పారు. త్వరలోనే కొప్పర్రు ఎత్తిపోతల పథకాన్ని మరమ్మతులు చేయించి 45 క్యూసెక్కుల నీటిని 15వ తేదీ నాటికి సరఫరా చేస్తామని చెప్పారు. కార్యక్రమ జెఇ రమేష్‌బాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, సర్పంచుల సంఘం అధ్యక్షులు కల్లూరు శ్రీనివాసరావు, టిడిపి ప్రత్తిపాడు అధ్యక్షులు గింజుపల్లి శివరాంప్రసాద్, పాతమల్లయ్యపాలెం సొసైటీ ప్రెసిడెంట్ కుర్రి సుబ్బారెడ్డి, కె.సదాశివరావు, కె.పెంటారెడ్డి, కె.బుల్లియ్య, భాగ్యారావు. కె.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న రైతులకు సర్టిఫికెట్ అందిస్తున్న ఎడిఎ

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

**ప్రజాశక్తి - ప్రత్తిపాడు:** ప్రకృతి వ్యవసాయంపై పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణను మండలంలోని వంగిపురం రైతుసేవ కేంద్రం వద్ద బుధవారం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి మాట్లాడుతూ జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కింద వంగిపురం గ్రామాన్ని ఎంపిక చేశారని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం చేస్తే పెట్టుబడి తగ్గడంతోపాటు మనుషుల, నేల ఆరోగ్యం బాగుంటుందని, ప్రకృతి వైపరీత్యాలను పైర్లు తట్టుకుంటాయని చెప్పారు. ఎడిఎ మోహన్‌రావు మాట్లాడుతూ 70 ఏళ్ల కిందట రసాయన ఎరువులు వాడలేదని, ఇప్పుడు అధిక వినియోగంతో భూమి నిస్సారం అవుతోందని చెప్పార. రైతులందరు ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. 30 మంది రైతులకు మొక్కజొన్నలో వేసే అంతర పంటల కిట్లు అందజేశారు. జీవన ఎరువుల తయారీని వివరించారు. శిక్షణ పొందిన రైతులకు ధ్రువపత్రాలిచ్చారు. జిల్లా వనరుల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ సునీత మండల వ్యవసాయ అధికారి షేక్ సుగుణ బేగం, ప్రకృతి వ్యవసాయం అధనపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సత్యనారాయణ, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి రాజవంశీ పాల్గొన్నారు.

# బీటెక్ చదివి బీరువాలు పగలగొడుతూ..

### చోరీ కేసుల్లో అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు
### 96 గ్రాముల ఆభరణాలు స్వాధీనం

నిందితుడి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న ఆభరణాలను చూపుతున్న ఎస్పీ వకుల్ జిందాల్ తదితరులు

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

బీటెక్ చదువుకుని, బెట్టింగులకు బానిసై, వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగు వరుస దొంగతనాలల్లో రూ.16 లక్షల విలువైన 96 గ్రాముల బంగారు ఆభరణాలు, 500 గ్రాముల వెండి ఆభరణాలతో పాటు రూ.5 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నిందితుణ్ణి 10 రోజుల్లోనే పట్టుకున్న తెనాలి రూరల్ సిఐ నాయబ్ రసూల్, కొల్లిపర ఎస్ఐ ఎస్.వి.ప్రసాద్‌ను ఎస్పీ అభినందించారు. కొల్లిపర మండలం మున్నంగి గ్రామానికి చెందిన మర్రి శివగోపి ఈ నెల 19న ఉదయం తన ఇంటికి తాళం వేసి, తాళం చెవిని ముగ్గు గిన్నెలో పెట్టి పొలం పనికి వెళ్లి, మధ్యాహ్నం వచ్చి చూసే సరికి తలుపుకు వేసిన తాళం తీసి ఉంది. ఇంటి లోపలకి వెళ్లి చూడగా బీరువా కూడా తెరిచి అందులో బంగారు ఆభరణాలు, రూ.5 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించి కొల్లిపర పోలీసులకు ఫిర్యాదు చేశారు. డిఎస్‌పి జనార్ధన్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. ముసుగుతో ఉన్న ఒక వ్యక్తి అనుమానాస్పదంగా బైకుపై తిరగడాన్ని సీసీ కెమెరాలు ద్వారా గమనించి, ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన పెనుగొండ మల్లికార్జునరెడ్డి అదుపులోకి తీసుకుని విచారణ చేయగా నేరాన్ని అంగీకరించాడు. దీనితో పాటు తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు దొంగతనాలు, మేడికొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దొంగతనం చేసినట్లు అంగీకరించారు. గత నవంబరు 23న కటేవరం గ్రామంలో ఓ ఇంటి తాళం పగలగొట్టి సుమారు 16 గ్రాముల బంగారం, 200 గ్రాముల వెండి వస్తువులు దొంగతనం చేశాడని, గత నవంబరు 29న మేడికొండూరు మండలం జగడగుండ్లపాలెం గ్రామంలో ఇంటి తాళం తీసి బీరువాలోని సుమారు 20 గ్రాముల బంగారపు వస్తువులు దొంగతనం చేశాడని, డిసెంబరు 10న తెనాలి మండలం హాఫ్‌పేట గ్రామంలో ఓ ఇంట్లో సుమారు 250 గ్రాముల వెండి వస్తువులు దొంగతనం చేశాడని ఎస్పీ వివరించారు. నిందితుడు మల్లికార్జునరెడ్డి బీటెక్ పూర్తి చేసి 2024వ సంవత్సరం నుండి ఇంటి వద్దనే ఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాడని, ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడి, వాటికి డబ్బుల కోసం అప్పులపాలయ్యాడని, ఈ క్రమంలోనే చోరీలకు అలవాటుపడ్డాడని చెప్పారు. నిందితుడిపై తెలంగాణ రాష్టంలోని హుజూర్ నగర్, చింతకాని, అనంతగిరి పోలీస్ స్టేషన్‌లలో 3 దొంగతనం కేసులు నమోదయ్యాయని, హుజూర్ నగర్ కేసులో జైలుకి వెళ్ళి వచ్చాడని ఎస్పి వకుల్ జిందాల్ వివరించారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ.. వెనక ముసుగులో నిందితుడు

## స్నేహితుని భార్యతో వివాహేతర సంబంధం

### హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

**ప్రజాశక్తి - తెనాలి**

వివాహేతర సంబంధం నేపథ్యంలో హత్యాయత్నం కేసులో నిందితుణ్ణి వన్‌టౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. సిఐ మల్లికార్జునరావు వెల్లడించిన వివరాల ప్రకారం... స్థానిక పాండురంగపేటకు చెందిన జంగా గంగ, ఆంజనేయులు స్నేహితులు. ఇద్దరూ ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేశారు. ఆ సమయంలో గంగ భార్య లక్ష్మీ తిరుపతమ్మకు ఆంజనేయులతో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారితీసింది. లక్ష్మీ తిరుపతమ్మ ఫోనులో మాట్లాడటం గమనించిన గంగ భార్యను వారించాడు. ఈ నేపథ్యంలో భార్యాభర్తలు కొంతకాలంగా వేరువేరుగా ఉంటున్నారు. గంగాపై లక్ష్మీ తిరుపతమ్మ గతంలో 3 టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తదనంతరం లక్ష్మీ తిరుపతమ్మ రైస్ కాలనీకి మకాం మార్చింది. ఈనెల 26న ఆంజనేయులు, లక్ష్మీ తిరుపతమ్మతో కలిసి ఉన్న సమయంలో గంగా వచ్చి కత్తితో ఆంజనేయులుపై దాడి చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు గంగాను అరెస్ట్ చేశారు. సమావేశంలో ఎస్సై కె.విజయకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు

**ప్రజాశక్తి - మాచర్ల రూరల్**

మాచర్ల పట్టణంలోని 25 వ వార్డు నూరు మసీదు దగ్గర ఉన్నటువంటి మసీద్ వద్ద పదేళ్ల నుండి ఒక అనాథ వృద్ధుడు బిక్షాటన చేస్తూ మసీదు దగ్గరే ఉండేవాడు. అతను మంగళవారం రాత్రి మరణించాడు. పట్టణ సీఐ వెంకటరమణ అక్కడ అందరిని విచారణ చేసి అంత్యక్రియలు నిర్వహించాలని రామకృష్ణ సేవ సమితి వ్యవస్థాపకులు మెట్టు గోవిందరెడ్డిని కోరారు. ఆయన వెంటనే స్పందించి తమ సభ్యులతో బుధవారం ఉదయాన్నే అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ సభ్యులు వినయ్, అజయ్‌కృష్ణ, గురవయ్య పాల్గొన్నారు. పి.హరిబాబు, ఎ.చంద్రయ్య, ఎం.పాపిరెడ్డి, జి.ప్రసాదు, జి.ప్రభావతి, మహిమ సిల్క్ షోరూమ్ వెంకటేశ్వర్లు, బ్రహ్మారెడ్డి ఆర్థిక సాయం అందించారు.

## గణపవరంలో పింఛన్ల పంపిణీ

**ప్రజాశక్తి - నాదెండ్ల**

మండలంలోని గణపవరంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ బుధవారం చేపట్టగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా హాజరయ్యారు. టిడిపి నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎం రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సిఎస్ఇ విభాగానికి ఎన్‌బిఎ గుర్తింపు

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

నర్సరావుపేట మండలం లోని ఎంఎం రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ముఖ్యమైన ఘనతను సాధించింది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సిఎస్ఇ) విభాగానికి దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన సంస్థ అయిన నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రెడిటేషన్ (ఎన్‌బిఎ), న్యూఢిల్లీ నుండి 3 సంవత్సరాల పాటు అధికారిక గుర్తింపు లభించింది. ఈ గుర్తింపు పొందడం ద్వారా కళాశాలలోని విద్యా ప్రమాణాలు, బోధనా విధానాలు, పరిశోధన కార్యకలాపాలు, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల ఫలితాలు మరియు నిరంతర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కళాశాల చైర్మన్ అట్లూరి శ్రీనివాస రెడ్డి, సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి ఇందుకు కృచేసిన సిఎస్ఇ విభాగ అధ్యాపక బృందం, హెచ్‌వోడిలు బోధనా, బోధనేతర సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందించారు. నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో గత కొన్నేళ్లుగా చేసిన నిరంతర శ్రమకు ఈ గుర్తింపు సాక్ష్యమన్నారు. ఎంఎం రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యా రంగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటుందన్నారు. నాణ్యమైన ఇంజినీరింగ్ విద్య అందించే సంస్థగా ముందుకు సాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. మల్లికార్జున, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కృష్ణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎ.పావని పాల్గొన్నారు.

## ఎరువులు దుకాణాల్లో తనిఖీలు

**ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్**

సత్తెనపల్లి పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలు, వాటి గోడౌన్లను వ్యవసాయ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు ఎడిఎ పి.మురళీకృష్ణ, కమిషనర్ కార్యాలయం వ్యవసాయ అధికారి కె.వెంకటరావు, సత్తెనపల్లి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రవిబాబు, మండల వ్యవసాయ అధికారి బి.సుబ్బారెడ్డి సంయుక్తంగా తనిఖీ చేశారు. రికార్డులు, ఇతర అనుమతి పత్రాలను పరిశీలించారు. యూరియాను అక్రమంగా నిల్వచేసి కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలుంటాయన్నారు.

## మీ సేవలు ఎప్పటికీ ఆదర్శమే : ఎస్పీ

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :** సుదీర్ఘకాలం పోలీసు శాఖలో సేవలు అందించి, పదవీ విరమణ పొందిన మీరు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తారని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బందిని ఎస్.పి సత్కరించారు. వీరిలో ఎఎస్ఐ టి.హరిబాబు, ట్రాఫిక్ కానిస్టేబుల్ జి.సుధాకర్, హోంగార్డు జె.శ్రీనివాసరావు ఉన్నారు.

# నరసరావుపేటలో సింజెంటా అగ్రి మేళా

### లక్కీడ్రా ద్వారా రైతులకు బహుమతులు ప్రదానం

రైతులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

ప్రఖ్యాత సింజెంటా కంపెనీ ఉత్పత్తులతో రైతులు తాము సాగు చేస్తున్న పంటలను సంరక్షించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న అఖిలభారత ఒంగోలు జాతి వృషభరాజముల బల ప్రదర్శన పోటీల వద్ద బుధవారం సింజెంటా అగ్రి మేళా కార్యక్రమం, ఉత్పత్తుల ప్రదర్శన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. 'సిమోడిస్ ఈ-బజ్ లక్కీ డ్రా నిర్వహించి తెగుళ్లపై సమర్థవంతంగా పని చేస్తున్న సిమోడిస్-మిరావిస్ మందులను రైతులకు బహుమతులుగా అందజేశారు. వ్యవసాయ శాఖ ఎడిఎ హనుమంతరావు మాట్లాడుతూ మిరప సాగులో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వాతావరణ మార్పుల వల్ల వచ్చే తెగుళ్ల నివారణకు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూటర్ హనుమంతరావు, టెర్రిటోరీ మేనేజర్ రాకేష్ మాట్లాడుతూ అగ్రి మేళాకు రైతుల నుండి విశేష స్పందన లభించిందన్నారు. తక్కువ పెట్టుబడితో ఆరోగ్యవంతమైన అధిక దిగుబడుల సాధనకు సింజెంటా కంపెనీ ఉత్పత్తులు వినియోగించాలని సూచించారు. సింజెంటా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలకు విస్తరించి వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న ఒడిదుడుకులకు ఎప్పటికప్పుడు శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాలతో కొత్త పరిశోధకులు చేసి రైతులకు అండగా ఉందన్నారు. రైతులకు ఆయా పంటలలో చేపట్టాల్సిన సమగ్ర యాజమాన్య చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. సిమోడిస్ 240 మిల్లీలీటర్ల మోతాదు ఎకరా పంటపై పిచికారీ చేయడం ద్వారా త్రిప్స్, నల్లి వంటి తెగుళ్లను సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. మిరావిస్ 200 మి.లీ ఎకరం పంటకు వాడటం ద్వారా ఆంత్రాక్నోస్, కొమ్మకుళ్లు, కాయమచ్చ, బూడిద తెగుళ్ల నివారించవచ్చన్నారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రైతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**Notice**
**In the court of Prl. District and Sessions Judge, Guntur**
**Case No. OP / 0000 858/2025**
Syed Reshma Vs syed Ali Akbar

నా క్లయింట్ అయిన సయ్యద్ రేష్మ తరఫున కోర్టువారు నోటీసులు పంపించిననూ ఆ నోటీసులు స్వీకరించనందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం పత్రికా ముఖంగా తెలియజేయడమైనది. వాయిదాతేది : 22-01-2026 వాయిదాకు మీరు రాని యెడల మీ పరోక్షంలో ఉత్తర్వులు ఇవ్వబడును.

**మొగిలి కోటేశ్వరరావు,**
**అడ్వకేట్, గుంటూరు**

**In The Court of the Principal District And Sessions Judge: Nellore**
**Crl.M.P.No. 1386 / 2025**
**Crl.A.No. / 2025**

**M/s. BMR Industries Private Limited,** Rep. by its Authorized Signatory, **Mallu Ravi Kumar,** Office Situated at D.No. 16-3-509, Ramamurthy Nagar, Mini Bypass Road, Nellore-524002.
- Petitioner / Appellant

Vs

**Sri Ramesh Pallabothu**
- Respondent / Respondent

**Notice**

To,
**Sri Ramesh Pallabothu,**
S/o **Satyanarayana,**
Sole Proprietor of M/s. Venkata Sai Sea Foods, Residing at Door No.3-1-44/1, Pathuru, Sivalayam Street, Narasaraopet, Guntur, Andhra Pradesh-522601.

పై నెంబరున పిటిషనరు/అప్పిలెంట్ క్రిమినల్ అప్పిలు దాఖలు చేయడంలో 45 రోజులు ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో **Crl.M.P.No. 1386 / 2025** అను పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే07-01-2026**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**చుండూరి శ్రీహరి నారాయణరావు,** బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు / అప్పిలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

## జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థి

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :** జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు తమ విద్యార్థి డి.అక్బర్ అలీ ఎంపికైనట్లు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాశరావు బుధవారం తెలిపారు. గతనెల 7,8,9 తేదీల్లో నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-17 బాలుర విభాగంలో నిర్వహించిన పోటీల్లో పల్నాడు జిల్లా జట్టులో డి. అక్బర్ ఆలీ అత్యుత్తమ ప్రతిభ కనపర్చినట్లు చెప్పారు. హర్యానాలో జరిగే జాతీయ స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన అక్బర్ అలీ ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని తెలిపారు. అక్బర్ అలీని డాక్టర్ నాగోతు ప్రకాష్‌రావుతోపాటు డైరెక్టర్ నాగోతు సబిత, ప్రిన్సిపల్ రేఖ పులేకర్, కోచ్‌లు సురేంద్ర, షరీఫ్, శ్రీకాంత్, శంకర్, సాంబ, కస్తూరి అభినందించారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

**ప్రజాశక్తి - మాచర్ల :** పట్టణ పరిధిలోని ప్రభుత్వ లేఅవుట్లలోని గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలనీ మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు అన్నారు. గృహ నిర్మాణ ఏఈ మరియదాసుతో కలిసి కమిషనర్ వేణుబాబు లేఔట్లను పరిశీలించారు. లేఔట్స్ హద్దులో ఉన్న ప్రవైట్ వెంచర్స్ ను తనిఖీ చేసి సరిహద్దులను పరిశీలించి, సూచనలు చేశారు. వర్క్ ఇన్‌స్పెక్టర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో పల్నాడు జట్టుకు తృతీయ స్థానం

**ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్**

కర్నూలులోని ఆదర్శ విద్యాసంస్థలలో డిసెంబర్ 29 30వ తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ రగ్బీ పోటీల్లో పల్నాడు జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించిందని పల్నాడు జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి.డానియెల్ తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను, కోచ్ ఎం.బాలాజీని పల్నాడు జిల్లా రబ్బీ అసోసియేషన్ అధ్యక్షులు ఇ.కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, ట్రెజరర్ ఎం.ప్రకాష్ అభినందించారు.

### భాష్యం విద్యార్థి ప్రతిభ

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ రగ్బీ పోటీలలో భాష్యం స్కూల్ 7వ తరగతి విద్యార్థి లాకు మహీధర్ యాదవ్ పల్నాడు జిల్లా నుండి ప్రాతినిధ్యం ప్రతిభ చూపాడని ప్రిన్సిపాల్ సుందరరావు తెలిపారు. మహీధర్‌ను ఉపాధ్యాయులు, పల్నాడు జిల్లా రగ్బీ అసోసియేషన్ కార్యదర్శి టి.డానియెల్ అభినందించారు.

## సిఐటియు మహాసభ జయప్రదం కోసం డప్పుల మోత

**ప్రజాశక్తి-పిడిగురాళ్ల**

సిఐటియు అఖిలభారత 18వ మహాసభ విశాఖలో గురువారం నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని రిక్షా, ముఠా కార్మికులు మహాసభ ప్రారంభ సూచికగా డప్పు కొట్టి 'హలో కార్మిక చలో విశాఖ' అని పిలుపునిచ్చారు. సిఐటియు మండల కన్వీనర్ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి, కార్పొరేటర్లకు పెద్ద, పెద్ద పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధానాలు చేపడుతోందన్నారు. పని గంటలు పెంపుదాలను విరమించు కోవాలని, మహిళలను రాత్రివేళ పని చేయించరాదని, మఠా కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డును నియమించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. గ్రామాల్లో పేదలకు ఆసరాగా ఉండే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయటం అంటే పేదల కడుపులు కొట్టడమేనని, మహాత్మా గాంధీ పేరు మార్చడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మిక హక్కుల కోసం, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి పోరాట కార్యాచరణను సిఐటియు మహాసభలో రూపొందిస్తారని చెప్పారు. ఐదు రోజుల పాటు జరిగే మహాసభ అనంతరం 4న భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందని, అన్ని రంగాల కార్మికులు, కర్షకులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రిక్షావర్కర్స్ నాయకులు షేక్ బాబు, కొమ్ము పుల్లారావు, దొండపాటి వెంకయ్య ,షేక్ మాబు, రామకృష్ణ, అంబటి బిక్షం, మర్కపూడి చిన్నా, రత్నం, షేక్ అన్వర్‌బాష, నాయక్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ కోసం ధర్నా

**ప్రజాశక్తి - వినుకొండ**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విబి-జిఆర్ఎఎంజి పేరుతో తెచ్చిన కొత్త ఉపాధి పథకాన్ని రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నూజెండ్ల ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ పేదల వలసలను అరికట్టి వారి ఆత్మ స్థైర్యాన్ని, ఆర్థిక స్వాలంబనను పెంచిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఈ చట్టంలో గుండె కాయ లాంటి పని హక్కును కాలరాసి మొండెం లేని తలకాయ లాగా జిఆర్ఎఎం జీ పేరుతో తేవడం ద్వారా కోట్లాది మంది పేదలకు తీవ్రమైన ద్రోహం చేసిందని విమర్శించారు. ఈ సవరణకు మన రాష్ట్రంలోని టిడిపి, జనసేనతో పాటు ప్రతిపక్ష వైసిపి కూడా ఓట్లు వేసి రాష్ట్రానికి తీరని ద్రోహం చేశాయని మండిపడ్డారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించి గాంధీని చంపిన నాథూరామ్ గాడ్సే పేరు వచ్చేలా మార్చడం దారుణమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నూజెండ్ల ఆశీర్వాదం, సిఐటియు నాయకులు కె.హనుమంత్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు యరబోతు సత్యనారాయణ, ఉపాధి హామీ కార్మికులు పులిగుజ్జు, మరియ దాసు, చిన్నోడు, మోషే పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సమస్యను తెలియజేస్తున్న గ్రామస్తులు

## ఇనిమెళ్లలో రేపటి నుండి భూ రీసర్వే

### గ్రామస్తులు అందుబాటులో ఉంటూ సహకరించాలని గ్రామ సభలో తహశీల్దార్ విజ్ఞప్తి

**ప్రజాశక్తి-ఈపూరు**

మండలంలోని ఇనిమెళ్ల గ్రామంలో శుక్రవారం నుండి జరిగే భూముల రీ సర్వేలో భాగంగా ముందస్తుగా గ్రామ సచివాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. తహశీల్దార్ ఎ.నళిని మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రీసర్వే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. గ్రామంలో మొత్తం విస్తీర్ణం 5201.64 ఎకరాలు ఉందని, ఇందులో రైతువారి పట్టాభూమి 3818.23 ఎకరాలు, దేవాలయాలకు సంబంధించి 167.49 ఎకరాలు, నివాసాలకు సంబంధించి 155.01 ఎకరాలు, ప్రభుత్వ భూమి 1296.18 ఎకరాలు ఉందని గ్రామస్తులకు వివరించారు. ఆయా భూములకు సంబంధించి ఇప్పటికే హద్దులు గుర్తించి హద్దు రాళ్ల ఏర్పాటు చేశామని, రెవిన్యూ అధికారులకు గ్రామస్తులు అందుబాటులో ఉంటూ రీసర్వేకు సహకారం అందించాలని కోరారు. సభలో పట్టాదార్ పాస్ బుక్ సమస్యను గ్రామస్తుడు తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో మీరావలి, గ్రామ సర్వేయర్ బి.నాగరాజు పాల్గొన్నారు.

## ఏపీపీగా బాధ్యతలు చేపట్టిన జానీబాష

**ప్రజాశక్తి - గురజాల**

స్థానిక న్యాయస్థాన భవనంలో సబ్‌కోర్ట్ ఏపీపీగా షేక్ జానీబాషా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గత 30 ఏళ్లుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. గతంలో ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. ప్రస్తుతం తనకు ఏపీపీగా నియామకంలో సహకరించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు జానీబాష కృతజ్ఞతలు తెలిపారు. జానీబాషాకు బార్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

## కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంఎఎం విద్యార్థినులు

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఎంఎఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినీలు షేక్ కరిష్మా, జి.రూప, ఎ.బిందు, వి.మౌనికలు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్ బుధవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 2 నుండి 5 వ తేదీ వరకు పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం గ్రామంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వీరిని కళాశాల చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామారావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు సన్నీ డానియల్, శంకర్ అభినందించారు.

## ప్రజాశక్తి 2026 క్యాలెండర్ అవిష్కరణ

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :** ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదం ఆచరణలో నిజం చేస్తూ ప్రజాశక్తి దినపత్రిక ప్రజల సమస్యలను నిరంతరం వెలుగు లోకి తెచ్చి పరిష్కారానికి కృషి చేస్తోందని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. ప్రజాశక్తి 2026 క్యాలెండర్, డైరీలను కలెక్టర్ నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సమాచార-ప్రజా సంబంధాల శాఖ జిల్లా అధికారి ఎఎస్ దీప్తి, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు. సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ ఆవిష్కరించి మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడి, ప్రతి అక్షరం ప్రజల పక్షం ఉండేలా రాసే దినపత్రిక ప్రజాశక్తి అని అన్నారు. టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ తన క్యాంపు కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రజాశక్తి పని చేస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తోందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పట్టణ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ, జిడిసిఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు నాయకులు ముప్పాళ్ల వెంకటేశ్వరరావు (బుజ్జి), పచ్చవ నరేంద్ర, షరీఫ్, వరవకట్ట యూసుఫ్, సైదా, వేణు, కడియాల తాండవకృష్ణ, నరసరావుపేట మండల రైతు ప్రధాన కార్యదర్శి మద్దుకూరి బ్రహ్మయ్య, రొంపిచర్ల మండల మహిళా అధ్యక్షులు పారా లక్ష్మీ, నాయకులు కనుమూరి లక్ష్మీ, ఎంఎఎం విద్యాసంస్థల చైర్మన్ మెదరమెట్ల రామశేషగిరిరావు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-సత్తెనపల్లి :** ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పట్టణంలోని ఆయన కార్యాలయంలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి నూర్‌బాషా జాన్‌బాబు, రాజుపాలెం మండల నాయకులు డాక్టర్ వట్టెంపూడి పవన్ కుమార్, సత్తెనపల్లి రూరల్ మండలం అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు, ప్రజాశక్తి సత్తెనపల్లి డివిజన్ ఇన్చార్జి ఎన్.కృష్ణ, విలేకరి ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - మాచర్ల :** పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరించారు. విలేకర్లు ఉప్పుతోళ్ళ రమేష్, యు.ప్రసాద్, పావులూరి సతీష్‌బాబు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి అచ్చంపేట :** ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆవిష్కరించి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు ఎన్.ఆశీర్వాదం. మచ్చ నవీన్, కె.దిబ్బయ్య పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - గురజాల :** స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ప్రజాశక్తి క్యాలెండర్‌ను అర్బన్, రూరల్ ఎస్సైలు వినోద్, అనంతకృష్ణ ఆవిష్కరించారు. బండి రవి, కె.కృష్ణ, రవికిరణ్, విలేకరి కె.నారాయణరావు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో కొత్త పింఛన్ల ఊసే లేదు

## కౌన్సిల్లో అధికార ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం

**ప్రజాశక్తి - తెనాలి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్త పింఛన్ల మంజూరు ఊసే లేదని వైసిపి కౌన్సిలర్లు ధ్వజమెత్తితే దానిని టిడిపి కౌన్సిలర్లు తిప్పి కొట్టే ప్రయత్నం చేశారు. పరస్పర వాదులాటతో గందర గోళంగా కౌన్సిల్ సమావేశం ముగిసింది. మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. అజెండా అంశాలను చదువు తుండగా వైసీపీ కౌన్సిలర్ ఆవుల కోటయ్య లేచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్త పింఛన్లు మంజూరు చేయటం లేదని, కనీసం దరఖాస్తు చేసుకునేందుకు సంబంధిత వెబ్ సైట్ పనిచేయడం లేదని, వార్డులో ప్రజలు పింఛన్లు మంజూరుపై నిలదీస్తున్నారని కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. టీడీపీ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి జోక్యం చేసుకొని తమ ప్రభుత్వంలో నూతన పింఛన్లు ఇచ్చామని, ఉద్దేశ పూర్వకంగా వైసిపి దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. దీంతో వైసిపి, టీడీపీ కౌన్సిలర్లు మధ్య వాదోప వాదాలు జరిగాయి. అంతా గందరగోళంగా మారడంతో చైర్ పర్సన్ ఐదు నిమిషాలు సమావేశాన్ని వాయిదా వేశారు. తిరిగి సమావేశం ప్రారంభమైన తర్వాత ఒకరి తర్వాత ఒకరు మాట్లాడని చైర్పర్సన్ సూచించారు. వైసిపి కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు లేచి తమ ప్రభుత్వంలో సంక్షేమ క్యాలెండర్‌ను ప్రకటించి దాని ప్రకారం నూతన పింఛన్లు ఆరు నెలలకు ఒకసారి మంజూరు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు పింఛన్లు ఇచ్చారని, మిగిలిన ఎటువంటి వికలాంగ, వ అద్ధాప్య పింఛన్లు నూతనంగా మంజూరు చేయ లేదని తెలిపారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ స్మశాన వాటికలను వారానికి ఒకసారి బాగు చేయించాలని వైసిపి కౌన్సిలర్ మొగల్ అహ్మద్ బేగ్ కోరారు. సిబ్బంది కొరత ఉందని, కొత్తగా కార్మికులను తీసుకు నేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, అది పూర్తిగానే స్మశాన వాటికలను బాగు చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వా యేసుబాబు బదులిచ్చారు. పట్టణంలో అనధికార కట్టడాలపై అధికారుల తీరు విమర్శలకు తావిస్తుందని కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య ఘాటు వ్యాఖ్యలు చేశారు. అధికారుల మధ్య సమన్వయ లోపం స్పష్టమవుతుందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ విభాగంలో సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పారు. పట్టణంలో నెలకొన్న పలు సమస్యలపై వైస్‌చైర్మన్ అత్తోట నాగవేణి, కౌన్సిలర్లు ఆవుల కోటయ్య, మట్లపూడి సంధ్యారాణి, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, మల్లిబోయిన సువర్ణరేఖాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అజెండా అంశాలు ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించి సమావేశాన్ని ముగించారు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అధ్యక్ష స్థానంలో ఛైర్‌పర్సన్, పరస్పరం వాదులాడుకుంటున్న కౌన్సిలర్లు

ప్రచారం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

## సిఐటియు మహాసభలు జయప్రదం చేయాలని అంగన్‌వాడీల ప్రచారం

**ప్రజాశక్తి - తాడేపల్లి**

పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అలాగే మహాసభ నిర్వహణ కోసం తమ వంతు ఆర్థిక సహాయం చేయాలని నిధి వసూలు చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు జనవరి 4వ తారీఖు నాడు విశాఖలో జరిగే బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బి.సుజాత, కుమారి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్ గోపాలకృష్ణ

## హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాశక్తి - తెనాలి**

పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడుకునేందుకు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ అన్నారు. రూరల్ గ్రామం కొలకలూరు పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన సివిల్ రైట్స్ డే లో ఆయన పాల్గన్నారు. గ్రామ కార్యదర్శి వై వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ మాట్లాడుతూ చట్టానికి ఏ ఒక్కరూ అతీతులు కాదని, చట్టం ముందు అంతా సమానమేనని చెప్పారు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగే విధంగా ఎవరు వ్యవహరించినా వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అత్తోట దీప్తి, వీఆర్వో కె.జార్జి థామస్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలోత్సవాల జయప్రదానికి సహకరించిన వారికి ధన్యవాదాలు

**ప్రజాశక్తి - పెదనందిపాడు**

మంగళవారం పెదనందిపాడు లోని పి.ఎ.ఎస్.కాలేజ్ లో జరిగిన బాలోత్సవాల జయప్రదానికి సహకరించిన వారికి బాలోత్సవాల కమిటీ చైర్మన్ దాసరి శేషగిరిరావు బుధవారం పత్రికా ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. మొదటి సారిగా పెదనందిపాడులో బాలోత్సవాలు నిర్వహించి నప్పటికీ పెదనందిపాడు, కాకుమాను మండలాలలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా తమ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులను బాలోత్సవాలకు తీసుకురావడం ఎంతో ఆనందం కలిగించిందని తెలిపారు.అడిగిన వెంటనే ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సెక్రెటరీ మరియు కరస్పాం డెంట్ లావు రత్తయ్య,ప్రెసిడెంట్ కాళహస్తి సత్యనారాయణ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. బాలోత్సవాల నిర్వహణ ఏర్పాట్లులో పూర్తి సహాయసహకారాలు అందించి బాలోత్సవాలు జయప్రదానికి తోడ్పాటు అందించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య గారికి, కళాశాల సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.క్రమశిక్షణ తో తమకు అప్పగించిన పనిని చక్కగా నిర్వహించిన కళాశాల ఎన్.సి.సి.విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.వివిధ ప్రాంతాల నుండి విచ్చేసి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి సహకారం అందించిన వారికి అందరికీ కఅతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ బాలోత్సవాలు ఏర్పాటు చేసిన తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం మరియు జన విజ్ఞాన వేదిక బాధ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బాలోత్సవాల జయప్రదానికి కృషి చేసిన పెదనందిపాడు, కాకుమాను మండలాల మండల విద్యాశాఖాధికారులు సి.హెచ్.రమేష్, పోపూరి జాకబ్, కె.ఎఫ్.కెనడీ, విజయ భాస్కర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సహకారం అందించిన పంచాయితీ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. బాలోత్సవాల నిర్వహణలో ముఖ్యపాత్ర పోషించిన మాజీ శాసన మండలి సభ్యులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్.లక్ష్మణరావుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కల్చరల్ ప్రోగ్రామ్ వద్ద న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన ఎ.వి.శివయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. బాలోత్సవాల నిర్వహణ ప్రచారం పాలుపంచుకున్న పత్రికా విలేఖరులకు కృతజ్ఞతలు తెలిపారు. భోజన సౌకర్యం కల్పించిన శ్రీనివాస కాటన్ అండ్ రైస్ మిల్ యాజమాన్యానికి, ప్రత్యేకంగా దాసరి శేషగిరిరావు, ముద్దన రాఘవయ్యలకు కఅతజ్ఞతలు తెలియజేశారు. అభినందనలు తెలిపిన వారిలో బాలోత్సవాల కమిటీ గౌరవాధ్యక్షులు నర్రా బాలకృష్ణ, అరవపల్లి కృష్ణమూర్తి, ముద్దన రాఘవయ్య, కన్వీనర్ మక్కెన జవహర్ రాణి, కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబులు ఉన్నారు.

## ఎరువులు బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు

**ప్రజాశక్తి - దుగ్గిరాల**

ఎరువులు బ్లాక్ మార్కెటింగ్ చేసిన అధిక ధరలకు విక్రయించిన ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ (1985) నిత్యవసర వస్తువుల చట్టం (1955) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయబాబు అన్నారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాలలో సొసైటీలు రైతు భరోసా కేంద్రాలు ప్రైవేట్ ఎరువుల దుకాణాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల సిఫారసుల మేరకే రసాయనికి ఎరువులు వాడాలని సూచించారు. రసాయనిక ఎరువులు మోతాదుకు మించి అధికంగా వాడటం వల్ల భూమిలో సారం తగ్గి చౌడు బారి పడి పంట చీడపీడల బారిన పడుతుందని తెలిపారు .రైతులు సరైన పోషక యాజమాన్యం చేపడితే నాణ్యత గల అధిక దిగుబడులు పొందవచ్చునన్నారు. సమతుల పోషక యాజమాన్యంలో భాగంగా నత్రజని భాస్వరం పొటాషియం ఉపయోగిస్తూ యూరియా అమ్మోనియా వాడకం తగ్గించాలన్నారు. మొక్కజొన్న, జొన్న పంటలకు రబీలో ఎకరానికి మూడు నుండి నాలుగు బస్తాలు సరిపోతాయన్నారు. మొదటి దశలో 55 కేజీలు రెండవ దశలో 110 కేజీల యూరియా ను నత్రజని భాస్వరం పొటాటో కలిపి వేయాలని సలహానిచ్చారు మండల వ్యాప్తంగా 2300 ఎకరాలలో మొక్కజొన్న, తెల్లజొన్న సాగవుతుందని ఇప్పటివరకు 1239 మెట్రిక్ టన్నుల యూరియాను అందించామన్నారు. యూరియా కొరత లేదు రైతులకు సరిపోవు అందిస్తామని తెలిపారు.

సొసైటీలో యూరియా స్టాకు వివరాలను పరిశీలస్తున్న మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయబాబు

రగ్బీ పోటీలలో బంగారు పతకం సాధించిన అరవింద క్రీడాకారులు

## రగ్బీ పోటీల్లో అరవింద విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్**

కర్నూలు జిల్లాలోని ఆదర్శ విద్యా మందిరంలో నిర్వహించిన 11 వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ రగ్బీ ఛాంపియన్షిప్‌లో ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి, మంగళగిరి అరవింద పాఠశాల రగ్బీ క్రీడాకారులు గుంటూరు జిల్లా జట్టు నుండి బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నట్లు అరవింద స్కూల్ నిర్వాహకులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోటీల ప్రారంభం నుండి గుంటూరు జిల్లా జట్టు ఆదిక్యతను సాధించిందని అన్నారు. క్రీడాకారుల మధ్య సమన్వయంతో, వ్యూహాత్మకమైన ఆట తీరు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో కూడా అదే ఉత్సాహంతో క్రీడాకారులు ప్రత్యర్థుల జట్టును ఓడించారు. బంగారు పథకం ను సాధించడం పట్ల అరవింద పాఠశాల యాజమాన్యం ఇంద్రాణి, చాగంటి సాయి అరవింద్ తమ ఆనందం వ్యక్తం చేస్తూ, క్రీడాకారులకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా రగ్బీ కార్యదర్శి దత్తారావు విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయస్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిఐటియు నాయకులు

## సిఐటియు బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాశక్తి- తాడేపల్లి**

సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు సందర్భంగా విశాఖపట్నంలో జనవరి 4వ తారీఖు నాడు జరగబోయే బహిరంగ సభ కరపత్రాన్ని బుధవారం తాడేపల్లి పట్టణంలోని రామయ్య కాలనీలో సిఐటి యు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు,ఆటో కార్మికులు, గఅహ నిర్మాణ కార్మికులు, ఉద్యోగులు, బహిరంగ సభ కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాల్లో కాకలు తీరిన కార్మిక నాయకులు ఈ మహాసభలో పాల్గని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై స్పష్టమైన విధానం రూపొందిస్తారని చెప్పారు. రానున్నరోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిపేందుకు కార్యక్రమాన్ని రూపొందించుకునేందుకు జరుగుతున్న ఈ మహాసభలకు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి, రేణుక, మల్లేశ్వరి, ఇక్బాల్ వెంకన్న, జానీ,ప్రసాదు, వేణు తదితరులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విద్యాశాఖ అధికారులు

## యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - ఫిరంగిపురం**

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌లను స్థానిక విద్యాశాఖ అధికారులు రవికాంత్, షేక్ సుభాని, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం బుధవారం ఆవిష్కరించారు. అనంతరం డైరీ, క్యాలెండర్‌ను పాఠశాలలకు, కార్యాలయాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు డేవిడ్ రాజు, సహాధ్యక్షులు బాసటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కార్తీక్, కోశాధికారి జి.వి.గిరి పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కోటేశ్వరరావు

## 'చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం'

**ప్రజాశక్తి - విజయపురిసౌత్**

రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు తోనే సాధ్యమని మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామ సర్పంచి దేరంగుల కోటేశ్వరరావు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచి సీఎం చంద్రబాబు పేదల పెన్నిధిగా నిలిచారని తెలిపారు. వృద్ధులకు రూ.4000, వికలాంగులకు రూ.6000 పింఛన్ అందించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమలో రామిశెట్టి సైదారావు, దేరంగుల హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - రెంటచింతల**

నూతన సంవత్సరం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఇచ్చే కార్యక్రమం ఒకరోజు ముందుగానే ప్రారంభమైంది. బుధవారం రెంటచింతల మండలంలోని 11 గ్రామాల్లో 91 శాతం పంపిణీ చేసినట్లు ఎంపీడీవో స్వరూపరాణి చెప్పారు. మొత్తం 6757 మందికి గాను సుమారు 5550 మందికి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జయబాబు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - మాచర్ల రూరల్**

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివ అద్ధిపనులు రాష్ట్రప్రగతికి బాటలు పరుస్తున్నట్లు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. బుధవారం మాచర్ల పట్టణం 10 వ వార్డులోని గౌడ కాలనీ, ఎర్రగడ్డ ప్రాంతాల్లో పర్యటించి, వ అద్దులు, దివ్యాంగులు, వితంతువు తదితరులకు పింఛన్ నగదును ఆయన అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో చంద్రబాబు నేత అత్వంలోని కూటమి ప్రభుత్వం ఎక్కడ రాజీపడటం లేదని ఉదాొటించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**లెనిన్ బాబు కుటుంబానికి పరామర్శ**

పట్టణ టీడీపీ నాయకుడు, మాజీ కౌన్సిలర్ కొండూరు లెనిన్ బాబు ఈ నెల 29 న ఆకస్మికంగా మరణించారు. పట్టణంలోని పి డబ్ల్యు డి కాలనీ నందు కొండూరు లెనిన్ బాబు గృహానికి బుధవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రమ్మరెడ్డి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని, దైర్యంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

**ప్రజాశక్తి - యడ్లపాడు**

నరేంద్ర సువర్ణ కుమారి పౌండేషన్ వారి ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామము నుండి కాటూరి మెడికల్ కాలేజీ వరకు రోడ్డుకి ఇరుప్రక్కల జీవిస్తున్న మతి స్థిమితం లేని వారు, వృద్ధులకి, రోడ్డు ప్రక్కన చలికి ఉన్నవారికి రగ్గులను కప్పారు. అనంతరం బిస్కెట్లు పంపిణీ చేశారు. మంగళవారం రాత్రి ఫౌండేషన్ సభ్యులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ అధ్యక్షురాలు, ఉప అధ్యక్షుడు వై.ప్రసాదరావు, జనరల్ నిజాంపట్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల హక్కులు కాపాడటంతో యుటిఎఫ్ కృషి అభినందనీయం

**యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే**

**ప్రజాశక్తి - మాచర్ల**

యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి క్యాంప్ ఆఫీసు నందు యుటిఎఫ్ రూపొందించిన డైరీ, క్యాలెండర్‌లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ మొదటి నుండి పలనాడు ప్రాంతంలో ప్రభుత్వ విద్యారంగ అభివఅద్ధికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా ఈ ప్రాంతంలో ప్రకఅతి వైపరీత్యాలు, విపత్తులు సంభవించిన సందర్భములో సామాజిక స్పృహతో యుటిఎఫ్ పోషించిన పాత్ర గుర్తు చేస్తూ కొనియాడారు. ప్రస్తుతం మన ప్రాంతంలో ఉపాధ్యాయుల కొరత లేకుండా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అనంత నాసరరెడ్డి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలైన ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుండి మినహాయించి, బోధనకి పరిమితం చేయాలని, 12వ పిఆర్సి అమలు చేయడంతో పాటు, పెండింగ్ డిఏలను, ఆర్థిక బకాయిలను చెల్లించుటకు చర్యలు చేపట్టాలని, ఉపాధ్యాయుల పట్ల విద్యాశాఖ కమిషనర్ కక్షపూరితమైన వైఖరిని విడ నాడాలని, ఐ ఆర్ ను వెంటనే ప్రకటించాలని, పలనాడు ప్రాంతంలో నూతన విద్యాలయాలు నెలకొల్పి విద్యాబివృద్ధికి కృషి చేయాలని కోరారు. సమస్యల పట్ల శాసనసభ్యులు సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల యుటిఎఫ్ శాఖ అధ్యక్షులు షేక్ నజీర్, ప్రధాన కార్యదర్శి ఎన్ ఆదినారాయణ, రాష్ట్ర కౌన్సిలర్స్ ఎస్.కె ఆయేషా సుల్తానా, యాగంటి మెహర్ బాబా, సహాధ్యక్షులు వి బాలాజీ నాయక్ సహాధ్యక్షురాలు బి.సునీత కోశాధికారి వెంకట నరసయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లా రామారావు, వెల్దుర్తి యుటిఎఫ్ అధ్యక్షులు పి.బలరాం, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసరావు, కోశాధికారి ఆర్ గోపీనాయక్, సహాధ్యక్షులు కె.లక్ష్మానాయక్, బి.రామాంజనేయులు సీనియర్ నాయకులు ఎస్.వి.ఎస్. నాగరాజు, కేశవరెడ్డి, సతీష్ కుమార్,ఏ కఅష్ణారెడ్డి, డి.ఏడుకొండలు,ఎన్ నాగరాజు కేఎస్ రాజు, ఎస్.కె.అలీ ముస్తఫా, చొక్లా నాయక్, పోలా మల్లికార్జునరావు, ఎస్.కె.గాలిబ్, సుధాకర్ సార్, కడియం శేఖర్ బాబు, మల్లేశ్వరి బాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - రాజుపాలెం**

యుటిఎఫ్ 2026 డైరీ, క్యాలెండర్‌ను బుధవారం మండల విద్యాశాఖ అధికారి-2 కె.వి.ఎల్.నరసింహారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండల పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు .మండలంలోని ఉపాధ్యాయులందరికీ 2026 సంవత్సరం అంతా మంచి జరగాలని, ఉపాధ్యాయులందరూ వచ్చే విద్యా సంవత్సరానికి ఇప్పుడు నుంచే ప్రణాళిక రచించుకొని కఅషి చేయాలని నరసింహారావు సూచించారు. కార్యక్రమంలో కొలసాని శ్రీనివాసరావు, విజయరాజు, శివకోటేశ్వర రావు , బి.ఫణి కుమార్‌బాబు, బాలాజీ నాయక్, ఖాసీం సయ్యద్, కె.గణేష్‌కుమారి, మొహమ్మద్ నూరుద్దీన్, కళ్యాణం శ్రీనివాసరావు, అంజి రెడ్డి, డి.శ్రీనివాస రావు, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - దాచేపల్లి**

దాచేపల్లి శాఖ యుటిఎఫ్ నూతన క్యాలండర్‌ను బుధవారం మండల విద్యాశాఖాధికారి 2 పినాకపాణి ఆవిస్కరించారు.మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో యుటిఎప్ శాఖ ఉపాధ్యాయులు నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిచారు.ఈ సందర్భంగా ఎంఈఓ పినాకపాణి మాట్లాడుతూ పాఠశాలలో మంచి విద్యాబోధన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యుటిఎప్ జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు,మండల శాఖ ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

## కష్టపడే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు : ఎమ్మెల్యే జూలకంటి

**ప్రజాశక్తి - మాచర్ల**

తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకూ సముచిత స్థానంతో గుర్తింపు ఉంటుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలను వివరించి, స్థానిక సమస్యలను యాప్ ద్వారా పార్టీకి తెలియజేసిన బూత్, యూనిట్, క్లస్టర్, గ్రామ, వార్డు ఇంచార్జ్ లకు, నాయకులు, కార్యకర్తలకు బుధవారం పట్టణంలోని నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రశంస పత్రాలను అందజేశారు. 116 మందికి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సంతకం చేసి పంపిన ప్రశంస పత్రాలను కార్యక్రమంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

**లక్షల కోట్లతో ఏపీ సర్వతోముఖాభివృద్ధి**

లక్షల కోట్లతో ఏపీ సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం పట్టణంలోని నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి 18 నెలల పాలనలో రాష్ట్రం అన్నీ రంగాల్లో ప్రగతి సాధించిందని ఆయన పేర్కొన్నారు. రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి, 26 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టారని ఆయన వెల్లడించారు. విశాఖపట్టణం కేంద్రంగా టీసీఎస్, ఇన్ఫోసిస్, గూగుల్ వంటి ఐటీ కంపెనీలు తీసుకురా వడంలో మంత్రి నారా లోకేష్ పోషించిన కీలక పాత్ర శ్లాఘనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలను అందుకున్న కార్యకర్తలతో ఎమ్మెల్యే జూలకంటి

## బిసి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయించండి

**ప్రజాశక్తి - దుర్గి**

బిసి కార్పొరేషన్ ద్వారా ఋణాలు మంజూరు చేయటానికి ధరఖాస్తులు తీసుకున్నారని, ఇంతవరకు ఇంటర్వ్యూలు చేయలేదని ఈ విషయాలు ప్రభుత్వదఅష్టికి తీసుకెళ్ళి ఋణాలు మంజూరయ్యాలా చూడాలని తాహసీల్ధార్ వర కుమార్ ను మండల టిడిపి నాయకులు కలసి విన్నవించారు. దుర్గి మండల తహసీల్దార్‌గా నూతన భాధ్యతలు తీసుకున్న డి.వి.బి. వర కుమార్ ను బుధవారం టిడిపి మండల యాదవ నాయకులు కలిసి పరిచయం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం బి. సి. ల కు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. బి.సి.సంక్షేమ అభివఅద్ధి కి సహకరించాలని కోరారు. ఇండ్ల స్థలాలు లేని వారికి అర్హత ను బట్టి ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని విన్నవించుకున్నారు. అనంతరం తహసీల్దార్ ను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి దుర్గిమండల క్లస్టర్ఇంచార్జి సింగు నాగేశ్వరావుయాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షులుఎల్లబోయిన రాంబాబు యాదవ్, జంగమహేశ్వరపాడు టిడిపి సీనియర్ నాయకులు ఆంజనేయులు యాదవ్, గుమ్మా వెంకటేశ్వర్లు యాదవ్, తేరాల గ్రామానికి చెందిన అంకిపల్లి ఎలీషా బాబు యాదవ్, తేరాల, పోలేపల్లి యూనిట్ ఇంచార్జి లు తదితరులు ఉన్నారు.

### ఘనంగా ఉద్యోగ విరమణ వేడుక

**ప్రజాశక్తి - మాచర్ల**

మాచర్ల పురపాలకసంఘం పారిశుధ్య విభాగానికి చెందిన ఉద్యోగులు తానికొండ సంతోషం, చెరుకూరి మైసమ్మ, బత్తుల రమణలు బుధవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ డి. వేణు బాబు పదవీ విరమణ చేసిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కమీషనర్ మాట్లాడుతూ, తమ విధి నిర్వహణలో అంకితభావంతో, నిజాయితీతో పనిచేస్తూ మాచర్ల పట్టణ పరిశుభ్రతకు వారు అందించిన సేవలు అభినందనీయమని తెలిపారు. వారి సేవలు మునిసిపాలిటీకే కాకుండా ప్రజలకు కూడా ఎంతో ఉపయోగపడినవని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

**ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్**

పెనుగొండ ను వాసవీ పెనుగొండగా మార్చిన కూటమి ప్రభుత్వానికి, ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ, ఉపాధ్యక్షులు. దివ్వెల శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు. సత్తెనపల్లిలో దివ్వెల శ్రీనివాసరావు బుధవారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్య వైశ్య సామాజిక వర్గానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేయటమే కాక కొన్ని అప్పటి కప్పుడు ఆర్య వైశ్య నాయకులు నుంచి వచ్చిన నూతన ప్రతిపాదనలు కూడా అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, నారా లోకేష్‌కు ధన్యవాదములు తెలిపారు.

### క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్**

పిడబ్ల్యుడి వర్క్ షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ క్యాలండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. సత్తెనపల్లి డివిజన్ కార్యాలయంలో ఏపీఎన్జిజిఓ. సత్తెనపల్లి తాలూకా యూనిట్ అధ్యక్షులు పి.మణిరావు, ఉపాధ్యక్షులు అరుణ కుమార్, యూనియన్ గౌరవాధ్యక్షులు, స్థానిక న్యాయవాది. నరిశేటి వేణుగోపాల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు ఈసందరరేగా పి.డబ్ల్యూ.డి. వర్క్ షాప్ & కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కేంద్రకమిటి కార్యదర్శి కంబాల శ్రీనివాస్ మాట్లాడారు. ఎన్.ఎస్. కెనాల్స్‌లో పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్.లను కన్వర్షన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వర్క్ ఛార్జి కార్మికులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లస్కరులపై పని భారం పడుతుందని వెంటనే కాలువలపై సిబ్బందిని నియమించాలని శ్రీనివాస్ కోరారు కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి. నాయకులు టి.రామతిరుపతిరావు, కె. శంకర్రావు, యూనియన్ నాయకులు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, లస్కర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్**

ప్రజలకు అభివృద్ధితో కూడిన సుపరిపాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.సత్తెనపల్లి మండలం వెన్నాదేవి గ్రామంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఎన్టీఆర్ భరోసా పించన్లను బుధవారం పంపిణీ చేశారు.ఇంటింటితిరిగి వృద్దులకు,దివ్యాంగులకు, వితంతువులకు పించన్లు అందచేశారు. ఈసందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందచేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరావు, టిడిపి నాయకులు కోమటినేని శ్రీనివాసరావు , సోలనంబీ, పచ్చా సుధీర్, జనసేన నాయకులు పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

## ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

**ప్రజాశక్తి- తాడేపల్లి**

ఒకరోజు ముందుగానే తాడేపల్లి పట్టణంలో బుధవారం సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో పెన్షన్లు పంపిణీ చేశారు. స్థానిక కఅష్ణుడు గుడి వద్ద జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ పాల్గని పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ,టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్ యాదవ్, అద్దంకి మురళీ,తాడి బోయిన గోపి, బుర్ర ముక్కు వెంకటరెడ్డి, తురక దుర్గారావు, మేకా పుల్లారెడ్డి, శ్రీనివాస్ మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - కొల్లిపర**

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందని ఎమ్మెల్సీ తెదేపా నాయకులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొల్లిపర ముస్లిం కాలనీలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు భీమవరపు చిన్న కోటిరెడ్డి తెదేపా నాయకులు వంగ సాంబిరెడ్డి షేక్ రఫీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గయ్యకు విద్య అంటే అమిత ప్రేమ

**ప్రజాశక్తి - దుగ్గిరాల**

ప్రముఖ సినీ నటుడు ఆకాశవాణి న్యూస్ రీడర్ లోకసభకు ఎన్నికైన తొలి సినీ నటుడు కళ వాచస్పతి కొంగర జయంతి కార్యక్రమాన్ని బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా అనేకమంది వక్తలు మాట్లాడుతూ కొంగర జగ్గయ్యకు విద్య అంటే చాలా ఇష్టమని అనేకమంది పేద పిల్లలను చదివించారనీ కొనియాడారు. దేశ చరిత్రలో లోకసభకు ఎన్నికైన తొలి సినీ నటుడుగా ఆయన చరిత్ర స అష్టించారని అనేకమంది వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాజా శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయురాలు జయరత్న రాణి, బి.లలితానంద ప్రసాద్, అన్నే శ్రీనివాసరావు బొల్లిముంత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి దుగ్గిరాల**

పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో అధికార యంత్రం ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకే మండల కేంద్రం దుగ్గిరాలలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. అధికార యంత్రాంగంతో కలిసి ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు ఈవో పీఆర్డి జవహర్లాల్ నెహ్రూ జి ఎస్ డబ్ల్యూ ఎస్ వెంకట్రావు గ్రామ కార్యదర్శి తెనాలి మురళీక అష? వీఆర్వో వర్మ ప్రజా ప్రతినిధులు ఎంపీపీ షేక్ జబీన్ యాడ్ చైర్మన్ ఉన్నాం ఝాన్సీ, మండల టిడిపి అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత, మాజీ యార్డు చైర్మన్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్ పై అవగాహన

**ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్**

విద్యార్థిని విద్యార్థులకు దశ దిశ నిర్దేశించేందుకు ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్‌లో బుధవారం కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అన్నపురెడ్డి కోటిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి సరైన పునాది వేసుకొని, ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు. లక్ష్యసాధన కోసం తమ గమ్యాన్ని విద్దేశించుకొని ఎదగాలన్నారు. తమ కలలను సాకారం చేసుకునేందుకు ఆకాశమే హద్దుగా లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, చామర్తి వెంకటేశ్వరరావు, జేవీఎస్ శాంత, అరుణ, అనిలా సుల్తానా, ఏం రామచంద్ర రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే వేటు తప్పదు

**ప్రజాశక్తి - పెదకాకాని**

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కార్యాలయము నుండి ప్రత్యేకమైన నిఘా బృందాలు మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామ శివారులో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ ఎంటర్‌ప్రైజెస్ ఎరువుల గోడౌన్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో సదరు గోడౌన్ యొక్క లైసెన్సు, ఎరువుల నిల్వలను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేసిన ఎరువుల బస్తాలకు మరియు భౌతికంగా ఉన్న ఎరువుల నిల్వలకు వ్యత్యాసం ఉండటం వలన 106 బస్తాల డి ఏ పి అనగా 5.3 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలు నిలిపివేశారు. ఈ తనిఖీలలో కమీషనర్ అండ్ డైరెక్టర్ కార్యాలయం నుండి వచ్చిన అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, గన్నవరం, ఎం.సునీల్, కమిషనర్ అండ్ డైరెక్టర్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారి బి.సురేష్‌బాబు, స్థానిక వ్యవసాయ అధికారి రమణ కుమార్ పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

**ప్రజాశక్తి - కొల్లిపర**

మండలంలోని ఎరువుల దుకాణాలను ప్రత్యేక నిఘా బృందం బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు రికార్డులను పరిశీలించారు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ధరల పట్టిక ప్రదర్శించాలని ఏ రోజు వివరాలు ఆ రోజే రికార్డులలో నమోదు చేయాలని స్పష్టం చేశారు లైసెన్స్ లేకుండా దొంగతనంగా ఎరువులను అమ్మినట్లయితే వారి పైన క్రిమినల్ కేసులను నమోదు చేస్తారని తెలియజేశారు ప్రత్యేక నిఘా బృందంలో గన్నవరం సహాయ వ్యవసాయ సంచాలకులు సునీల్ కమీషనరేట్ వ్యవసాయ అధికారి బి. సురేష్‌బాబు కొల్లిపర మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - చేబ్రోలు**

బుధవారం మండలంలోని నారా కోడూరు గ్రామములోని ప్రైవేటు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి పి.ప్రియదర్శిని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలలో యూరియా యొక్క నిల్వాలు మరియు వాటి అమ్మదల మరియు ఇతర ఎరువుల లభ్యత గురించి తనిఖీ చేయునప్పుడు చేబ్రోలు, గ్రామంలో రెండు దుకాణాలలో సరియైన అనుమతి పత్రాలు చూప నందు వలన 169.95 మెట్రిక్ టన్నుల ఎరువులను అమ్మకాలు నిలిపివేయడం జరిగినది. ఈ ఎరువులు యొక్క విలువ రూ. 3,98,700/- ఇంకను మండలంలో ఎవరైనా అధిక రేట్లు అమ్మినచో, సరైన పత్రాలు లేకుండా ఎరువులు అమ్మినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొంటామని చెప్పారు.

# బాల్యవివాహాల రహిత భారత్‌పై వందరోజుల అవగాహన

మాట్లాడుతున్న జియావుద్దీన్

**ప్రజాశక్తి - గుంటూరు లీగల్**

బాల్య వివాహాలు లేని సమాజం సాధన కోసం 100 రోజుల అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ అన్నారు. అవగాహన కార్యక్రమాల ప్రారంభం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో బుధవారం వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో సయ్యద్ జియాఉద్దీన్ మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత అని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అవేర్‌నెస్, సపోర్ట్, హెల్ప్ అండ్ యాక్షన్ (ఆశ) అనే కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు. ఈ పథకం ప్రకారం బాల్య వివాహాలను నిరోధించడంలో ఒకే విధమైన, సమర్ధవంతమైన, చట్టబద్దమైన స్పందనను అందించడమే ఈ ఆశ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి.హెచ్.విజయ్‌కుమార్, జిఎంసి డిప్యూటీ కమిషనర్ వెంకటకఅష్ణ, ప్యానెల్ అడ్వకేట్ కట్ట కాళిదాసు, మీడియేషన్ అడ్వకేట్ వసుమతి పూర్ణిమ వార్డు సెక్రెటరీలు, ఆఫీసర్లకు అవగాహన కల్పించారు.

# ఎం.బుక్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాశక్తి - మంగళగిరి**

తాడేపల్లి ఎం బుక్ కార్మికులకు నైట్ డ్యూటీ కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరసన దీక్ష బుధవారం నాటికి 13వ రోజు చేరింది. నైట్ డ్యూటీ కొనసాగించాలని కోరారు. ఈ సందరరేగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ ఎం బుక్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 13 రోజులు అవుతున్న ఇంతవరకు అధికారులు స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ స్పందించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వర్లు, ఎం.బాలాజీ, కె.శ్రీనివాస రావు, యూనియన్ నాయకులు బి.వి.జయమ్మ, పార్వతి, ఖలీల్, అనిత, కనకదుర్గ పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

# మహిళా కాలేజి అధ్యాపకురాలికి ఉత్తమ ఎన్ఎస్ఎస్ అవార్డు

**ప్రజాశక్తి - గుంటూరు**

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజి తెలుగు అధ్యాపకురాలు, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 కార్యక్రమ నిర్వహణాధికారి డాక్టర్ డి.ధాత్రికుమారికి 2024-25 సంవత్సరానికి ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ పరిధిలో అందచేసే ఉత్తమ ఎన్ఎస్ఎస్ నిర్వహణ అధికారి అవార్డు అందుకున్నారు.ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో ధాత్రికుమారి చేసిన సేవలు, స్వచ్ఛభారత్, రక్తదానం ఆవశ్యకత, దత్తత గ్రామంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహణ, మత్తు పదార్ధాలు వాడకం వలన కలిగే నష్టాల గురించి అవగాహనా ర్యాలీలు, ప్లాస్టిక్ వాడకం గురించి సమాజ అవగాహనా సదస్సులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పథకాల గురించి విద్యార్థులకు తెలియచేయటం, మహిళా సాధికారత గురుంచి విద్యార్థులకు ప్రేరణాత్మక తరగతులు నిర్వహించడం, మొక్కలు నాటే కార్యక్రమాలు చేయడం తదితర కార్యక్రమాలకు గుర్తింపుగా వర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో ఉపకులపతి ప్రొఫెసర్ కె.గంగాధరరావు చేతులమీదుగా పురస్కారం అందకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఆర్.జోత్స్నకుమారి, అకడమిక్ కోఆర్డినేటర్ పి.నిర్మలకుమారి, తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎన్. విజయలక్ష్మి, ఇతర అధ్యాపకులు ధాత్రికుమారికి అభినందనలు తెలిపారు.

నినాదాలు చేస్తున్న కార్మికులు

## 393 రోజులుగా సిమెంట్ కార్మికుల దీక్షలు

**ప్రజాశక్తి-తాడేపల్లి**

చట్ట ప్రకారం తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 393 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేములదుర్గారావు, షేక్ సుభాని, డి.నాగేశ్వరావు, మల్లె గురవయ్య, తుపాకుల నాగేశ్వరావు ప్రారంభించారు. దీక్షల్లో ఎలగపాటి యహోషువ, రావూరిఇజ్రాయల్, కందుకూరి హగ్గయ్య, బి.సూర్యప్రకాష్, బత్తుల భూలక్ష్మి, కూర్చున్నారు. కార్యక్రమంలో ఏనుగుల సాంబశివరావు, రమాదేవి, శారమ్మ, లక్ష్మి, శారదా, రిబ్కా, సువర్ణ, రమణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ కార్మికులకు నూతనసంవత్సరం ప్రారంభంలో పరిష్కారం లభించాలని కోరుకుంటున్నామని, ఈ సుదీరె దీక్షలకు పట్టుదలతో ప్రతిరోజూ వస్తున్న అక్కలకు, కార్మిక సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

పెన్షన్లను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు, అధికారులు

## పేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పింఛను

**ప్రజాశక్తి - మంగళగిరి**

పేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం అని టిడిపి గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు. జనవరి నెల 1వ తేదీన పంపిణీ చేయాల్సిన పెన్షన్ నగదును 2026 నూతన సంవత్సర ఈసంర్భంగా కూటమి ప్రభుత్వం ఒక రోజు ముందుగానే డిసెంబర్ 31వ తేదీ బుధవారం పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో గోపాలక కృష్ణ థియేటర్ వద్ద గల నాపరాళ్ళ బజాంలో పోతినేని శ్రీనివాసరావు కమిషనర్ అలీమ్ భాషతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు. పద్మశాలి అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య పెన్షన్ నగదు పంపిణీలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఓప్రక్క అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ, మరో వైపు సంక్షేమ పథకాలను పేదలకు చేర వేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు పాలెపు రామారావు శుభాకాంక్షలు

**ప్రజాశక్తి - తాడేపల్లి**

నూతన సంవత్సరం 2026 మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని టిడిపి పెనుమాక సీనియర్ నాయకులు పాలెపు రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలోని అధికారులు, ప్రజలు, టిడిపి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. 3, 4 కొండవీడు స్కూల్‌లో ౹సీనల సందడి: మట్టిబొమ్మలు, గ్రీటింగ్ కార్డుల ప్రదర్శన విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కొండవీడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్‌ఎంలు అత్తలూరి మాధవి, సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన 300 రకాల గ్రీటింగ్ కార్డులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన లింగారావుపాలెం హెచ్‌ఎం కేవీ రామిరెడ్డి విద్యార్థుల నైపుణ్యాన్ని కొనియాడి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కృష్ణవేణి, డాక్టర్ జన్నుసాహెబ్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డిడి రమేష్, పాశం రామారావు తదితరులు

## ప్రజాశక్తి క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - గుంటూరు**

ప్రజాశక్తి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం బ్రాడీపేటలోని పత్రిక కార్యాలయంలో నిర్వహించారు. సంస్థ జిల్లా కన్వీనర్ బి.సుధాకిరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎల్.రమేష్ ఆవిష్కరించారు. డైరీని ప్రజాశక్తి బాధ్యులు పాశం రామారావు ఆవిష్కరించారు. అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రజాశక్తి అంటే మనది అనే భావన చాలా మంది పాఠకుల్లో ఉందని అన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయటం, అణగారిన వర్గాల కోసం పనిచేయటం అభినందనీయం అన్నారు. భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చెందాలని అక్షాంక్షలు తెలిపారు. ప్రజాశక్తి సిబ్బందికి, పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాశం రామారావు మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో ప్రజల కోణంలో వార్తలు అందించటంలో ప్రజాశక్తి ముందుపీఠిన ఉందన్నారు. దేశంలో మతత్వం పెరుతోందని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ పెరుగుతున్న నేపథ్యంలో మరింత బాధ్యతాయుతంగా ప్రజా సమస్యలను వినూత్నంగా పాఠకులకు అందించే కృషి చేయాలన్నారు. బి.సుధాకిరణ్ మాట్లాడుతూ ఎన్ని సవాళ్లు ఎదురైనా సామాజిక బాధ్యతగా ప్రజల పక్షం వహించి వార్తారచన చేయలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి సిహెచ్.శంకర్, స్టాఫ్ రిపోర్టర్ ఎవిడి శర్మ, సిటీ ఇన్‌చార్జి కె.సుధీర్, పల్నాడు ఇన్‌చార్జి ఎన్.కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## క్వారీ పేలుళ్లపై గొల్లపాలెం గ్రామస్తుల ధర్నా

**ప్రజాశక్తి - ఫిరంగిపురం**

ధర్నా చేస్తున్న గ్రామస్తులు

స్థానిక కొండ క్వారీల్లో బ్లాస్టింగ్ పేలుళ్ల నుంచి తమను కాపాడి న్యాయం చేయాలంటూ గొల్లపాలెం గ్రామ ప్రజలు బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.కొండ క్వారీల పక్కనే ఉన్న తమ ఇళ్లపై గ్రానైట్ క్వారీల నుంచి బ్లాస్టింగ్ పేలుళ్లతో ఇళ్లపై రాళు పడి ఇళ్ళు ధ్వంసమై దుమ్ము ధూళితో అనారోగ్యాల పాలై ఇబ్బందులు పడుతుంటే ఇంత వరకు అధికారులు ఎవరూ పట్టించుకోలేదని ఆగ్రహావేశాలతో రెవిన్యూ అధికారులపై ధ్వజమెత్తారు. వెంటనే క్వారీలను మూసి వేయించి తమకు న్యాయం చేయాలని కోరుతూ రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన తహశీల్దార్ జె.ప్రసాదరావు గొల్లపాలెం గ్రామానికి వెళ్లి క్వారీలను పరిశీలించి క్వారీ యజమానులకు నోటీసులు జారీ చేశామని గ్రామ ప్రజలు భయపడాల్సిన పనిలేదని తెలియజేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గానికి కఅషి చేస్తానని తహసీల్దార్ చెప్పారు.

# సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం

**ప్రజాశక్తి - పెదనందిపాడు**

సమస్యల ప్రరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గం అని సి.ఐ.టి.యు.జిల్లా కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. బుధవారం పెదనందిపాడు లోని ఉర్దూ స్కూల్ లో జరిగిన అంగన్ వాడీల సెక్టార్ సమావేశంలో నేతాజీ పాల్గొని ప్రసంగించారు. అంగన్ వాడీలు గత ప్రభుత్వంలో 42 రోజుల సమ్మె చేసిన సందర్భంగా నేటి కూటమి నాయకులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే, మీ సమస్యలను పరిష్కారం చేస్తామని చెప్పారని, అధికారంలోకి వచ్చి 18 నెలలైనా ఇప్పటివరకు ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని అన్నారు. మట్టి ఖర్చులకు 25 వేల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసి, దాన్ని 15 వేలకు తగ్గించారని, ఎక్కువ జీతాలు వచ్చే ప్రభుత్వ ఉద్యోగులకు మట్టి ఖర్చులకు 25 వేల రూపాయలు ఇస్తూ ,సాధారణ జీతాలతో పనిచేస్తున్న అంగన్‌వాడీలకు 15వేల రూపాయలు ఇవ్వడం అన్యాయమని అన్నారు. అంగన్వాడి సెంటర్లుకు అద్దె చెల్లించలేక, అంగన్వాడీ వర్కర్ లు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారం కోసం అంగన్వాడి సెంటర్లు నిర్మించాలని లేదా ప్రభుత్వమే ఇల్లు అద్దెకు తీసుకొని ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్‌లు ప్రభుత్వ ఉద్యోగులని చెప్పి, ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ఏవీ అమలు జరపడం లేదని, రోజువారి జీవనం గడపడం చాలా కష్టంగా ఉందని అన్నారు. నాసిరకం కోడిగుడ్లు సరఫరా చేస్తున్నారని అన్నారు. కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం అంగన్‌వాడీల జీతాలు పెంచి ,ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్నీ అంగన్‌వాడీలకు వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నిటికీ పోరాటమే ఏకైక మార్గమని తెలిపారు. విశాఖలో ఈ నెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరుగుతున్న సి.ఐ.టి.యు. 18వ జాతీయ మహాసభలు సందర్భంగా జనవరి 4 వ తేదీ న బహిరంగ సభ జరుగుతుందని, ఆ బహిరంగ సభలో అంగన్ వాడీలందరూ పాల్గొనాలని కోరారు. సి.ఐ.టి.యు.జిల్లా కార్యదర్శి జి.రమణ మాట్లాడుతూ అంగన్ వాడీలందరూ సంఘటితంగా ఉంటే ఎలాంటి సమస్యనైనా ఎదుర్కోవచ్చునని అన్నారు.సంఘం మీ సమస్యల పరిష్కారం కోసం మీరు చేసే పోరాటానికి అండగా ఉంటుందని అన్నారు.అంగన్వాడీ ప్రత్తిపాడు ప్రాజెక్టు కార్యదర్శి ప్రేమలత, పెదనందిపాడు మండల అధ్యక్షురాలు పార్వతి, సి.ఐ.టి.యు.మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడారు.అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రదర్శన నిర్వహించారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

# అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన కలెక్టర్

అన్న క్యాంటీన్‌లో ఆహారాన్ని రుచి చూస్తున్న కలెక్టర్, కమిషనర్

**ప్రజాశక్తి - గుంటూరు**

అన్న క్యాంటీన్లలో ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన , శుభ్రమైన ఆహారం నిర్దేశిత పరిమాణంలో అందించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలసి మిర్చి యార్డులోని అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్లో పరిసరాల శుభ్రతను, ఉదయం సరఫరా చేస్తున్న అల్పాహారాన్ని పరిశీలించారు. రోజువారీగా అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం చేసే వారి సంఖ్యను, నిర్వహణ, శుభ్రత తదితర వివరాలను క్యాంటీన్ మేనేజర్ ద్వారా తెలుసుకున్నారు. అల్పాహారం తీసుకుంటున్న పలువురు కార్మికులు, మిర్చి అమ్మకానికి తీసుకువచ్చిన రైతులతో, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాహనాల డ్రైవర్లతో కలెక్టర్ అన్న క్యాంటీన్లో సరఫరా చేస్తున్న ఆహార నాణ్యతపై అభిప్రాయాలను తెలుసుకోగా వారు సంతఅప్తి వ్యక్తం చేశారు.కలెక్టర్ స్వయంగా అల్పాహారం భుజించి, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి సంతఅప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించే లక్ష్యంతో నడుస్తున్న అన్నక్యాంటీన్లలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారంను అందించాలన్నారు. క్యాంటిన్లో భోజనశాల, భోజనాలు సరఫరా చేసే ప్రాంతాలు, క్యాంటీన్ ఆవరణ నిరంతరం శుభ్రపరుస్తూ ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు. అన్నా క్యాంటీన్లో ఆహార సరఫరాతో పాటు, ఇతర మౌలిక సౌకర్యాల నిర్వహణను నగరపాలక సంస్థ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

**ఎన్‌టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ**

మిర్చియార్డ్ సమీపంలోని సుబ్బారెడ్డి నగర్‌లో జనవరి నెల ఎన్‌టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పలువురు వృద్ధులు, వితంతువులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెన్షన్ దారుల జీవన విధానం, రేషన్ సరఫరా, ఆరోగ్య పరిస్థితిని, ప్రభుత్వం నుంచి అందుతున్న వైద్యసేవల వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకట కఅష్ణయ్య, జిఎంసి ఎస్ఈ సుందరరామిరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, ఉపాసెల్ పిఓ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

# 4న విశాఖపట్టణానికి తరలిరండి

**ప్రజాశక్తి - గుంటూరు**

సర్వ సంపదలను సృష్టించేది కార్మికవర్గం ఒక్కటే అని అటువంటి కార్మికవర్గానికి నాయకత్వం వహించే కార్మిక సంఘం సిఐటియు అని సిఐటియూ జిల్లా అధ్యక్షులు బి. లక్ష్మణరావు అన్నారు. సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్న నేపథ్యంలో నల్లపాడులో యూనియన్ పతాకాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జి.పవన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లక్ష్మణరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం నుండి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్‌లను కేంద్ర ఎన్.డి.ఏ ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఈ లేబర్ కోడ్‌లు కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే విధంగా ఉన్నాయని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. జిఎస్టి తగ్గించామని కేంద్రం గొప్పలు చెబుతున్నా సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. రూపాయి విలువ డాలర్‌తో పోల్చుకుంటే 94 రూపాయలకు చేరింది అన్నారు. విద్యుత్ రంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను సంస్థలని ప్రైవేట్ పరం చేస్తున్నారని విమర్శించారు. 32 మంది బలిదానంతో విశాఖ ఉక్కును కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కు పరిరక్షణపై కూటమికి చిత్తశుద్ధి కరువైందన్నారు. మహాసభల ముగింపు సందర్భంగా 4న విశాఖలో జరిగే ర్యాలీ బహిరంగ సభలో కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, విద్యుత్ రంగా కార్మికులు, సిఐటియు నాయకులు ఎన్ వేణు, హేమంత్, పచ్చల ఆనంద రావు, కోటయ్య, సాంబరాజు, సురేష్, గాబ్రేలు పాల్గొన్నారు.

LIC చైర్మన్ గారిచే సన్మానం పొందిన
"నబి" గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు
9 NABI
గత 31 సం॥ల నుండి (18-10-1994) LIC & బ్యాంకింగ్ రంగంలో అనేక సేవా మైలురాళ్ళను అధిగమించి, 2021 సం॥లో LIC లో ప్రతిష్టాత్మకమైన MDRT (USA) ని కైవసం చేసుకొని, LIC "క్లియా" ద్వారా మరియు నబీ రికవరి ఏజెన్సీ ద్వారా అనేక మంది నిరుద్యోగులను ఉపాధిని కల్పించుతూ... LIC లో 2025లో గిన్నిస్‌బుక్ అవార్డును పొంది, 2025 నవంబర్ 14వ తేదీన హైదరాబాద్‌లో LIC చైర్మన్ గౌ॥ దొరై స్వామి గారిచే సన్మానం (అత్యధిక వ్యాపారం చేసి) పొందిన సమాజ సేవకుడు "నబి అబ్దుల్లా ఛారిటబుల్ సొసైటీ" వ్యవస్థాపకులు, చిన్న తురకపాలెం గ్రామ మాజీ సర్పంచ్ జనాబ్ నబి అబ్దుల్లా సాహెబ్ గారి పుత్రరత్నం, మా అందరివాడు "షేక్ నబి బాజి" గారికి మా హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ... మీ...
LIC AOI ఏజెంట్స్ యూనియన్
నబి అబ్దుల్లా ఛారిటబుల్ సొసైటీ

నబి అబ్దుల్లా ఫైనాన్షియల్ సర్వీసెస్
LIC నబి క్లియా టీమ్
జోనల్ మేనేజర్ గారి సమక్షంలో LICచైర్మన్ గౌ॥ దొరైస్వామి గారిచే సన్మానం పొందిన "నబి"కి శుభాకాంక్షలు. నరసరావుపేట